ఆంధ్రభూమి

జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ

శుక్రవారం, 21 మే 2004

-- బాలబాలికల్లో --

సృజనాత్మకతను వెలికి తీయాలి

యాకుత్‌పురా, మే 20: బాల బాలికలలో దాగి వున్న నైపుణ్యాన్ని సృజనాత్మకతను వెలికితీయడానికి సమ్మర్ ఆర్ట్ క్యాంప్ లాంటి ప్రత్యేక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని బల్దియా కమిషనర్ చిత్రా రామచంద్రన్ అన్నారు. గురువారం ఉదయం సాలార్‌జంగ్ మ్యూజియంలో గత పక్షం రోజులుగా బాల బాలికలకు నిర్వహించిన సమ్మర్ ఆర్ట్ క్యాంప్ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నిత్యం దైనందిన జీవితంతో విసిగి వేసారే పిల్లలకు సహజ సిద్ధమైన ప్రకృతి అందాలతోపాటు కళల పట్ల వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులకు కూడా ఉందని ఆమె నూచించారు. శాస్త్ర సాంకేతిక రంగాలు అనూహ్యంగా విస్తరిస్తున్న సమాజంలో కళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని చిత్రా వివరించారు. ఇటువంటి ప్రత్యేక కార్యక్రమాలలో చిన్న వర్గాలు, ప్రాంతాల నుండి వచ్చే బాల బాలికల నంగమంతో కళలతోపాటు సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవడానికి వీలు కలుగుతుందని చిత్రా తెలిపారు. బాల బాలికలు రూపొందించిన చిత్రాలు, ఆయిల్ పెయింటింగ్స్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్స్, మెహిందీ, గ్రీటింగ్ కార్డ్స్ తదితర వాటిని చూసిన చిత్రా రామచంద్రన్ ఆనందంతో వారిని అభినందించారు.మ్యూజియం డైరెక్టర్ డా.ఎ.కె.వి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ బాల బాలికలలో కళలను ప్రోత్సహించేందుకు పలు సంవత్సరాలుగా 'సమ్మర్ ఆర్ట్ క్యాంప్'ను మ్యూజియంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం నిర్వహించిన క్యాంపులో 152 మంది బాలబాలికలు పాల్గొన్నారని, వీరికి శిక్షణ పొందిన టీచర్లతో తర్ఫీదు ఇప్పించామని ఆయన వివరించారు. ఉపాధ్యాయులకు మొమెంటోలు, సర్టిఫికెట్లను చిత్రా రామచంద్రన్ ప్రదానం చేశారు. అనంతరం బాలబాలికలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కీపర్లు ఘన్‌శ్యామ్ ప్రసాద్ కుసుమ్, నాయక్, వీరేందర్‌లతోపాటు అహ్మద్ అలీ, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రదర్శన

మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సాలార్ జంగ్ మ్యూజియంలో పక్షం రోజులపాటు ప్రత్యేక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు మ్యూజియం డైరెక్టర్ డా.ఎ.కె.వి.ఎన్.రెడ్డి తెలిపారు. ఇస్లామిక్ హెరిటేజ్ ఫౌండేషన్ నంస్థ ఆధ్వర్యంలో 'ది బెనిఫేక్టర్ అండ్ ఎడ్యుకేటర్ ఆఫ్ మ్యాన్‌కైండ్' అంశంపై ప్రదర్శన కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రదర్శనలో మహ్మద్ ప్రవక్త జీవిత విశేషాలు తెలిపే పలు చిత్రాలతోపాటు పవిత్ర పుణ్యక్షేత్రాలైన మక్కా, మదీనా ప్రాంతాల చిత్రాలు ఉంటాయని నంస్థ ఉపాధ్యక్షుడు ఒమర్ అలీఖాన్ చెప్పారు. మహ్మద్ ప్రవక్త 43 నం.లు మక్కాలో జీవిత విశేషాలు, 10 నం.ల మదీనా జీవిత విశేషాలు కూడా ఉంటాయని ఆయన అన్నారు. ప్రదర్శనలో నుమారు 500 సైగా గ్రంథాలు, చిత్రాలు, క్యాలిగ్రఫీ తదితర కళా ఖండాలు ఉంటాయన్నారు. రెండు రోజులపాటు నదస్సు, ఇస్లామిక్ క్యాలిగ్రఫీపై చర్చా కార్యక్రమం కూడా ఉంటుందని ఖాన్ వివరించారు. విద్యార్థులకు పలు పోటీలు సైతం నిర్వహించి ప్రశంసా పత్రాలను అందజేస్తామని ఆయన తెలిపారు. ప్రదర్శన మే 23 నుండి జూన్ ఐదవ తేదీ వరకు కొనసాగుతుందని ఖాన్ చెప్పారు.

వ్యక్తిత్వ వికానంపై తరగతులు

సాలార్‌జంగ్ మ్యూజియంలో బాల బాలికలు, విద్యార్థులకు మూడు రోజులపాటు వ్యక్తిత్వ వికానంపై శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ సైకలాజికల్ అసోసియేషన్ నంస్థ ప్రతినిధి పద్మినీ రంగరాజన్ తెలిపారు. సిగ్గు, బిడియపడే లక్షణాలను తొలగించడం, పబ్లిక్ స్పీకింగ్, మానసిక స్థితిగతులను దృఢంగా పటిష్టపరచడం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పద్మిని చెప్పారు. మూడు రోజులపాటు జరిగే శిక్షణా తరగతులు ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటలకు ముగుస్తుందని ఆమె తెలిపారు. ఆసక్తి గలవారు మ్యూజియం కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె తెలిపారు.

ANDHRA BHOOMI, MAY 21, 2004.
POPULAR TELGU DAILY NEWS MAGAZINE.
'CREATIVITY' HELPS IN GROWTH AND DEVELOPMENT.